క్లుప్తంగా

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

సోంపేట : సోంపేట సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సోంపేట, బిరుసువాడ కాలనీ, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.

నందిగాం: కొత్తగ్రహారం సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో కొత్తగ్రహారం, దేవపురం, తురకులకోట, బడగాం, పెద్దబాణాపురం, జడ్యాడ, కవిటి అగ్రహారం, ఆనందపురం గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంకరరావు తెలిపారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ద్విచక్రవాహనం చోరీ

టెక్కలి: టెక్కలి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. పట్టణానికి చెందిన అవుగాన మిన్నారావు తన ద్విచక్ర వాహనాన్ని కాంప్లెక్స్ ఆవరణలో పార్కింగ్ చేసి సొంత పని నిమిత్తం బస్సుపై ఇతర ప్రాంతానికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి బండి కనిపించకపోవడంతో చోరీకు గురైనట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించారు.

రేపు ఉచిత వైద్య శిబిరాలు

కాశీబుగ్గ: పలాస మండలం లొత్తూరు, పెంటిభద్ర గిరిజన గ్రామాల్లో ఈ నెల 3న ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పలాస మండల లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ చైర్‌పర్సన్, పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

పళ్లెంలో రాములవారి పాదముద్ర!



పళ్లెంలో కనిపిస్తున్న పాదముద్ర

కవిటి: మండలంలోని రాజపురం సీతారామాలయంలో అర్చకులు మోహన్ గురువారం ఉదయం గుడి తలుపులు తీసే సమయానికి పళ్లెంలో రాములవారి పాదముద్ర స్పష్టంగా కనిపించింది. రోజువారీ దర్శనానికి వచ్చిన భక్తులు ఈ విషయాన్ని గుర్తించి చర్చించుకోవడంతో పెద్దసంఖ్యలో పరిసర ప్రాంతాలకు చెందిన వారంతా వచ్చి గుమిగూడారు.

ఆరు సీలింగ్ ఫ్యాన్ల వితరణ



ఫ్యాన్లు అందజేస్తున్న జగ్గారావు

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన చల్లా జగ్గారావు ఆరు సీలింగ్ ఫ్యాన్లను గురువారం వితరణగా అందజేశారు. శిక్షాసప్తా, సుభిన్ భోజనం కార్యక్రమంలో భాగంగా వీటిని అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మెండ అప్పారావు, కూసెట్టి కాంతారావు, పుప్పు కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న తులసీదాస్‌రెడ్డి

ఇచ్ఛాపురం: పట్టణంలోని స్వర్ణభారతి విద్యాసంస్థల ఆవరణలో 50 మంది పేదలలకు గురువారం దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. విద్యాసంస్థల చైర్మన్, వైఎస్సార్‌సీపీ నాయకులు చాట్ల తులసీదాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని విద్యాసంస్థల ఆవరణలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చాట్ల సుజాత, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాయకులు పాల్గొన్నారు.

వయనాడ్ వరద బాధితులకు నివాళి



నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

కవిటి: కేరళలోని వయనాడ్‌లో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన 123 మందికి ఎర్రగోవిందపుట్టుగలో గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. మృతులకు ఆత్మశాంతి కలగాలని కోరుతూ కొవ్వొత్తులు వెలిగించారు. కార్యక్రమంలో ఈపరి జగన్నాథం, చెన్నూరు రమేష్, పసుమర్తి ధర్మారావు, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

● ఖరీఫ్ పనుల్లో బిజీబిజీ



రంపకాన సమీపంలో వరినాట్లు వేస్తున్న మహిళలు

ఆకు జల్లుతున్న రైతన్న



లొత్తూరు సమీపంలో వరినాట్లు



దమ్ముపడుతున్న రైతు



లొత్తూరులో ఆకుతీస్తున్న గిరి మహిళలు

ఖరీఫ్ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. ఇటీవల వర్షాలు కురిసి వాతావరణం అనుకూలంగా ఉండటంతో దమ్ములు, ఆకుతీతలు, వరినాట్లు పనుల్లో బిజీగా ఉంటున్నారు. పలాస, మందస మండలాల మధ్య లొత్తూరు, సందూరు గ్రామాల సమీపంలో కనిపించిన దృశ్యాలివి.

– కాశీబుగ్గ

ఎమ్మెల్యే దృష్టికి పూండి వర్తక కేంద్రం సమస్యలు



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న పూండి వ్యాపార సంఘం నేతలు

వజ్రపుకొత్తూరు : ప్రధాన వర్తక వ్యాపార కేంద్రం పూండిలోని వర్తక సంఘం నేతలు గురువారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను కలిశారు. స్థానిక పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు పుచ్చ ఈశ్వరరావు, మాజీ సర్పంచ్ సీపాన గోపి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ తదితరులు పూండి కేంద్రంలో నెలకొన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారులకు అన్ని విధాలా అండగా ఉంటానని, సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్.మురళీరావు, దున్న రమేష్, కె.ధర్మారావు, నూకరాజు, వెంకటరావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.రమణ, ఎం.బృంద, శనాపతి సతీష్, కెంగువ రాబాబు, కె.శేఖర్, ఆర్.రాము పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సంతబొమ్మాళి: విద్యార్థులు కంటి పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ఎంఈవో చిన్నవాడు అన్నారు. జాతీయ అంధత్వ దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా నివారణ సంస్థ సౌజన్యంతో దండుగోపాలపురం జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అధికారి ఎంఆర్‌కె దాస్, ఎంఈఓ–2 డి.అర్జునుడు, పీహెచ్‌సీ డాక్టర్ సుధీర్, ఆరోగ్య విస్తరణాధికారి నాగేశ్వరరావు, హెచ్ఎం కె.చైతన్య, ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు, లక్ష్మి నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, ఆశ కార్యకర్తలు ఎస్.హేమలత, బి.రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థుల వసతికి తాత్కాలిక చర్యలు

వజ్రపుకొత్తూరు రూరల్: విద్యార్థుల వసతి సౌలభ్యానికి తాత్కాలిక చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. మత్స్యకార గురుకుల బాలుర పాఠశాల (అక్కుపల్లి)లో సమస్యలు పరిష్కరించాలని ఇటీవల పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ మేరకు ఆమె గురువారం బైపల్లి, అక్కుపల్లి గ్రామాల్లో పర్యటించి పాఠశాలను పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి బెండి గేటు వద్ద 10 ఎకరాల్లో స్థలం మంజూరు చేసినట్లు చెప్పారు. అనంతరం బైపల్లిలో పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తిరుమలరావు, ప్రిన్సిపాల్ జి.ప్రశాంతి, పార్టీ నాయకులు పి.విఠల్, సూరాడ మోహన్‌రావు, బి.శివ, టి.చాణక్య, శశిభూషణ్, జేజేరావు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సంతబొమ్మాళి: నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న 271 ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గురువారం పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్‌లు గురువారం పంపిణీ చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఇంటర్ విద్యార్థులకు మళ్లీ మధ్యాహ్న భోజన పథకం పునరుద్ధరిస్తామని మండల టీడీపీ అధ్యక్షుడు జీరు భీమారావు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భీమేశ్వరరావు, నాయకులు కర్రి విష్ణుమూర్తి, పుక్కళ్ల శ్రీనివాసరావు, కుచెట్టి కాంతారావు, రెడ్డి అప్పన్న, మెండ అప్పారావు, సుగ్గు శాంతి స్వరూపరెడ్డి, వాడరేవు కృష్ణారావు, రాణా ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.



నౌపడలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్, నాయకులు

కాశీబుగ్గ: మందస జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థులకు ఎమ్మెల్యే శిరీష పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ల్యాండ్ సీలింగ్ భూములను సర్వే చేయాలి



జేసీకి వినతిపత్రం అందిస్తున్న నారాయణరావు

నందిగాం: ల్యాండ్ సీలింగ్ భూములను సర్వే చేసి దళితులకు, గిరిజనులకు పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు బోకర నారాయణరావు కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలో జాయింట్ కలెక్టర్ ఫర్మద్ అహ్మద్ ఖాన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో దళిత, ఆదివాసీల భూ సమస్యలు పరిష్కరించాలని, భూస్వాములు, పెత్తందారుల ఆక్రమణలో ఉన్న ల్యాండ్ సీలింగ్ భూములను సర్వే చేసి దళితులకు, ఆదివాసీ పేదలకు అందజేయాలని విన్నవించారు. జేసీని కలిసిన వారిలో డి.రాము, చింతాడ శ్రీనివాస్, ఎం.అప్పారావు ఉన్నారు.

విద్యార్థిని కోచింగ్‌కు సాయం



ట్రస్ట్ తరఫున సాయం అందిస్తున్న గ్రామస్తులు

కవిటి: మండలంలోని గొండ్యాలపుట్టుగలో పేద కుటుంబానికి చెందిన బొర్ర ఝాన్సీ సివిల్ కానిస్టేబుల్ కోచింగ్ కోసం విశాఖపట్నంలోని ఓ కోచింగ్ సెంటర్‌లో చేరింది. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న చింతామణిట్రస్టు స్పాన్సర్‌షిప్‌గా అందించిన రూ.50,000 నగదును గురువారం ఝాన్సీ కుటుంబసభ్యులకు అందించారు. కార్యక్రమంలో కవిటి గ్రామస్తులు పి.శేఖర్, బి.రమేష్, బి.వెంకటేశ్వరరావు, ఎ.మధు, పి.లక్ష్మణమూర్తి, పి.ఉమామహేష్, ఎం.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ



కాశీబుగ్గ: హరిపురంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష, కలమట వెంకటరమణ



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో పింఛన్ పంపిణీని పర్యవేక్షిస్తున్న ఆర్డీఓ భరత్ నాయక్

ఇచ్ఛాపురం రూరల్/కవిటి/కంచిలి/పలాస/కాశీబుగ్గ: పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాల్లో గురువారం పింఛన్ల పంపిణీ ప్రశాంతంగా ముగిసింది. పలాస మున్సిపాలిటీతో పాటు రెంటికోట, హరిపురం గ్రామాల్లో ఎమ్మెల్యే గౌతు శిరీష, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణ పింఛన్లు పంపిణీ చేశారు. ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో జరిగిన పింఛన్ల పంపిణీని పలాస ఆర్డీఓ డాక్టర్ భరత్‌నాయక్ పర్యవేక్షించారు. మిగిలిన మండలాల్లోనూ పంపిణీ ప్రశాంతంగా జరిగింది.

జీఓ 117 రద్దు చేయాలి



ఎంపీడీఓ నీరజకు వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

కంచిలి: జీఓ 117 రద్దు చేయాలని యూటీఎఫ్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఈఓలు, ఎంపీడీఓ , తహశీల్దార్ సిబ్బందికి గురువారం వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు సుదర్శన్ బెహరా, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురళి నాయిక, నల్లాన రవి, కోశాధికారి టి.త్రినాథ్, మండల ముఖ్య కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు ఎస్.వెంకటరావు, పైల పురుషోత్తంరెడ్డి, జె.భగవతి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లుగా బాధ్యతల స్వీకరణ

పలాస: పలాస తహసీల్దారుగా సత్యం గురువారం విధుల్లో చేరారు. ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ చేరిన ఎస్.ఎస్.వి.ఎస్.నాయుడు స్థానంలో సత్యం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీషాను మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు లక్ష్మీనారాయణ, ఆర్ఐ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు: మండల నూతన తహశీల్దార్‌గా పి.బాల గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల సమయంలో ఇక్కడ పని చేసిన ఎం.సురేష్ ఇటీవల బదిలీపై వెళ్లిపోయారు. దీంతో పార్వతీపురంమన్యం జిల్లా నుంచి బాల ఇక్కడికి బదిలీపై వచ్చారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజ్, మండల సర్వేయర్ కె.తిరుపతిరావు, ఆర్ఐ డి.పవిత్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నిక నోటిఫికేషన్ విడుదల



నోటిఫికేషన్ విడుదల చేస్తున్న ఎంఈఓ కె.అప్పారావు

ఇచ్ఛాపురం: స్కూల్ మానిటరింగ్ కమిటీ (ఎస్ఎంసీ) ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మండల విద్యాశాఖాధికారి కె.అప్పారావు తెలిపారు. ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణవీధి ఒడియా ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ నెల 8న నిర్వహించిన ఎన్నికకు సంబంధించి విధి విధానాలను ఉపాధ్యాయులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఢిల్లేశ్వరరావు, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఈ నెల 8న జరగబోయే పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు–2024కు అధికారులు సహకరించాలని ఎంఈఓ కురమాన అప్పారావు కోరారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ ఎన్.వెంకటరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్, సీఐ టి.ఇమ్మాన్యుయేల్‌రాజ్, రూరల్ ఎస్ఐ ఎన్.లక్ష్మణ్‌లను కలిసి ఎన్నికల విధి విధానాలను వివరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

కంచిలి: స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికపై విద్యారుథల తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని ఎంఈఓ–1 ఎస్.శివరాంప్రసాద్ అన్నారు. మండలంలోని ఎక్కల ప్రాథమిక పాఠశాలలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారావు, కామేశ్‌రెడ్డి, జీవిత బెహరా, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమ్మపాలు అమృత తుల్యం



మాట్లాడుతున్న ఆశి మంధాకిని

ఇచ్ఛాపురం రూరల్: అమ్మపాలు అమృత తుల్యమని లొద్దపుట్టి–2 ఎంపీటీసీ సభ్యురాలు ఆశి మంధాకిని అన్నారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం జగన్నాథపురం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అపోహాలు వీడి బాలింతలు పిల్లలకు పాలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రత్నాల శోభద్ర, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



మొక్కలు అందజేస్తున్న గ్రీన్ ఆర్మీ సంస్థ ప్రతినిధులు

సోంపేట : విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై అవగాహన కలిగి మొక్కల పెంపకం చేపట్టాలని గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బి.గోపాల్ అన్నారు. బేసి రామచంద్రాపురం ఉన్నత పాఠశాలకు గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో కదంబ, చెర్రీ, బాదం తదితర మొక్కలు గురువారం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం చంద్రశేఖరరావు పట్నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు

సోంపేట: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సోంపేట సీనియర్ సివిల్ జడ్జి జె.శ్రీనివాసరావు అన్నారు. సోంపేటలోని సంస్కారభారతి జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలపై గురువారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితాలు నాశనమవుతాయన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మద్దు సర్వేశ్వరరావు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల రక్షణ అందరి బాధ్యత



బాలల సంరక్షణపై మాట్లాడుతున్న జీఆర్‌పీ పోలీసులు

కాశీబుగ్గ: బాలలు అక్రమ రవాణాకు గురికాకుండా అందరూ తమవంతు కృషి చేయాలని పలాస గవర్నమెంట్ రైల్వే పోలీసుస్టేషన్ సిబ్బంది కోరారు. బాలల రక్షణ, గంజాయి అక్రమ రవాణా తదితర అంశాలపై పలాస రైల్వేస్టేషన్‌లో గురువారం ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ ఎం.సోమేశ్వరరావు, ఆర్‌పీఎఫ్ సిబ్బంది ఎస్.జీవరత్న, డబ్ల్యూపీసీ జె.అనిత, ఆర్‌పీఎఫ్ చైల్డ్‌లైన్ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులపై అత్యాచారాలు అరికట్టాలి



ర్యాలీ నిర్వహిస్తున్న పలాస జూనియర్ కళాశాల విద్యార్థులు

కాశీబుగ్గ: రాష్ట్రంలో రెండు వారాలుగా చిన్నారులపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోవడం సిగ్గుచేటని, వీటిని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రవి డిమాండ్ చేశారు. చిన్నారులపై అత్యాచారాలకు వ్యతిరేకంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ పలాస నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పలాస జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పలాస కాంప్లెక్స్ ఆవరణలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. మహిళా హోంమంత్రిగా ఉండి కూడా మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. దిశా, నిర్భయ, పోక్సో చట్టాల్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలాస నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పవన్, గుణశేఖర్, సూర్య, విజయ్, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

దళిత, గిరిజన నాయకుల సంబరాలు

కాశీబుగ్గ: ఎస్సీ ఉప కులాలకు సుప్రీం కోర్టులో న్యాయమైన తీర్పు దక్కిందంటూ దళిత, గిరిజన నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలోని గాంధీజీ, అంబేడ్కర్, బాబు జగజ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గిరిజనులు, ఆదివాసీ సంఘం, ఎంఆర్‌పీఎస్, దళిత నాయకులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు